# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 21 మే 2023


## అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

### నాలుగు నెలల్లోనే సబ్‌కలెక్టర్‌కు బదిలీ

**రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త**

రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 20న రాజంపేట సబ్‌కలెక్టర్‌గా ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ నియమింపబడ్డారు. 4 నెలలకే తిరిగి ఆయనను జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్నత పోస్టుకు పంపడం విశేషం. సబ్‌కలెక్టర్ స్థానంలో ఎవరిని నియమించలేదు. అయితే రాజంపేట సబ్‌కలెక్టర్ బాధ్యతలను తాత్కాలికంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో కడప కలెక్టర్‌ను ఆదేశించారు.



ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

## పరిహారంలో న్యాయం చేస్తాం సహకరించండి

### మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళి

**మదనపల్లె, మే 20 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

ఎన్‌హెచ్-42 రోడ్డు విస్తరణలో ఇండ్లు, భూములు కోల్పోయే వారికి సరైన పరిహారం అందజేస్తాం సహకరించాలంటూ ఆర్డీఓ ఎంఎస్ మురళి తెలిపారు. శనివారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో బి.కొత్తకోట, కురబలకోట మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భూమి, ఇండ్ల వలువను పట్టి పరిహారం అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. పరిహారంలో ఎవరికి ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ అధికారులు, తహశీల్దార్లు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే..

**- లక్ష్మీపార్వతి నుంచి పార్టీని కాపాడుకోకపోయి ఉంటే ఎన్టీఆర్ శతజయంతి ఉండేది కాదు**

**- జిల్లాలో యువగళం విజయవంతం చేయాలి**

**- టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**





**కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:**

వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సర్వనాశనం అయిన ఏపీ బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే అని టీడీపీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దేవుని కడప రోడ్డులోని రహమతీయ ఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి, జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో వేదికపై తేల్చి చెప్పారు. ఆనాడు లక్ష్మీపార్వతి నుంచి పార్టీని కాపాడుకోకపోయి ఉంటే ఈనాడు ఎన్టీఆర్ శతజయంతి ఉండేది కాదన్నారు. ప్రపంచ దేశాలలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను నిర్వహించడం తెలుగు ప్రజలు గుర్వించదగ్గ విషయమన్నారు. నెల్లూరులో సారా నిషేధానికి అఖిలపక్షంతో కలిసి పోరాటం చేస్తే ఎన్టీఆర్ వచ్చి తనను అభినందించి నిసేధిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మద్యనిషేధం చేశారని ఆయన గతాన్ని గుర్తు చేశారు. రైతు సంక్షేమం కోసం ఏడాదికి రూ.50తో ఉచిత విద్యుత్తును అందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. 12 గంటల విద్యుత్తు అందిస్తానన్న జగన్ ఒక గంట కూడా సక్రమంగా అందివ్వలేదని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం తీరు అధ్వానంగా ఉందన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి హత్యలో సంబంధం ఉన్న అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసే ధైర్యం సీబీఐకి లేదా అని అనుమానామాన్ని వ్యక్తం చేశారు.

**జగన్ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత : టీడీపీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి బీటెక్ రవి'**

జగన్‌రెడ్డి పాలన రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఆ వ్యతిరేకత పులివెందులలో కూడా ఉందని తెదేపా గెలిచేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్‌లు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలపై రక రకాల పన్నుల భారం వేసి పీల్చి పిప్పి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ కార్పొరేటర్ ఉమాదేవి, మహిళా నాయకురాలు లక్ష్మీప్రసన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని దీనికి చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం, మే 20 ప్రభాతవార్త :**



జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బండపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర నూతన భవన ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను ,మందులను అందించడం జరుగుతొందన్నారు అంతేకాక గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతోపాటు అవసరమైన ఇతర సేవలను అందించడం జరుగుతొందన్నారు.రైతు భరోసా కేంద్రం రైతులకు ఒక దేవాలయంలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ,మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి(బాబు), బాబు, సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, మాజీ ఎంపిపి కదిరయ్య, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి,మాజీ ఎంపిటిసి రమణ, సర్పంచ్‌లు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, రామాంజులు, మునీర్, ఆంజనేయులు,రఘు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి చిన్న నరసింహులు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, రెడ్డిబాబు రెడ్డి, కోటిరెడ్డి, బయారెడ్డి, లక్ష్మయ్య, బసిరెడ్డి,రవీంద్రా రెడ్డి, రాజారెడ్డి,ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, రెడ్డెయ్య రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీనివాసులు, నాగరాజ, ఆదిరెడ్డి, అమరనాధ రెడ్డి, పాల్గొన్నారు.

**రైతుల డబ్బు స్వాహా చేసిన మేనేజర్‌పై కేసు నమోదు**

వార్త IVవ పేజీలో

## మేరీ లైఫ్, మేరీ స్వచ్ఛ నగర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- మున్సిపల్ కమీషనర్ కృష్ణా రెడ్డి**

**బద్వేలు అర్బన్, మే 20 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలో జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛంద కార్పోరేషన్ ఆధ్వర్యంలో మేరీ లైఫ్, మేరీ స్వచ్ఛ నగర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో కమీషనర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5వ తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛంద కార్పోరేషన్ ఆధ్వర్యంలో మేరీ లైఫ్, మేరీ స్వచ్ఛ నగర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలో భాగంగా మే 20 నుండి జూన్ 5వ తారీఖు వరకు 15 రోజుల పాటు రీ సైక్లింగ్‌కు ఉపయోగపడే పాత పుస్తకాలు, బట్టలు, బొమ్మలు, ప్లాస్టిక్, ఇతర వస్తువులను పెద్ద ఎత్తున సేకరించడం జరుగుతుందన్నారు. అలాగే పాత వస్తువుల సేకరణ కోసం పట్టణంలోని అన్ని సచివాలయాల వద్ద రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు చైతన్యవంతులై తమ వద్ద నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు, దుస్తులు, చెప్పులు, టోపీలు, దుప్పట్లు, బ్యాగులు, సైకిళ్ళు, కుర్చీలు, ఎలక్ట్రికల్ వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు ఆర్ఆర్ఆర్ సెంటర్లకు అందజేయాలన్నారు. ఆయా వస్తువులను అవసరమైన వారికి అందజేస్తామని, మిగిలిన వాటిని రీసైక్లింగ్‌కు పంపుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థ వారు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ముని కుమార్, ఆర్వో బాష మరియు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణా రెడ్డి.

## బిజెపి చేతిలో వైకాపా టిడిపిలు కీలు బొమ్మలు : తులసిరెడ్డి



**పోరుమామిళ్ళ, మే 20 ప్రభాతవార్త :**

రాష్ట్రానికి బి.జె.పి. ఒక శని గ్రహంలా, వైకాపా, టిడిపి పార్టీలు రాహుకేతువులుగా దాపురించాయని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. పోరుమామిళ్ల పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే కమలమ్మ స్వగృహంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదాకు పంగనామాలు పెట్టింది. విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే లేదుబీ విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల ఊసిలేదు. ఆంధ్రుల ఆత్మాభిమానికి ప్రతీక అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను అమ్మకానికి పెడుతోందన్నారు. బి.జె.పి. దేశాన్ని అమ్మకానికి పెట్టిందని ప్రభుత్వ రంగ సంస్థలను, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వే స్టేషన్లను అమ్మేస్తుందన్నారు. నిరుద్యోగం పెరిగిపోతోందని, పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు సామాన్యునికి అందుబాటులో లేవని వారు విమర్శించారు.

# జిలాల్లో పెరిగిన ఎండలు

**అనూహ్యంగా పెరిగిన విద్యుత్ వినియోగం**

**రాయచోటి, మే 20 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రమైన రాయచోటిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా మదనపల్లె పట్టణం కూడా ఈసారి ఎండ దెబ్బకు విలవిలలాడుతుంది. జనం బయటకు రావాలంటే జంకుతున్నారు రాజంపేట పీలేరు రైల్వే కోడూరు లోనూ ఈసారి ఎండల ప్రభావం ఎక్కువగానే ఉంది ఎండలు ముదురుతుండడంతో జిల్లాలో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగింది పరిశ్రమలు ఇల్లు వ్యవసాయ బోరుబావులు ఇలా అన్ని రంగాల్లో విద్యుత్ వినియోగం బాగా పెరిగింది. చల్లని ప్రదేశంగా గుర్తింపు పొందిన మదనపల్లెలో వాతావరణంలో ఏర్పడిన మార్పులతో ప్రస్తుత ఉష్ణోగ్రతలు బగ్గుమంటున్నాయి పదేళ్ల కిందట రాయచోటి పట్టణంలో 30 నుంచి 35 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేవి ప్రస్తుతం 45 డిగ్రీలకు పెరిగింది గత రెండు నెలలుగా రాయచోటి పట్టణం ప్రజలను ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మధ్యాహ్నం 11 లోగానే ఇళ్లకు చేరుకుంటున్నారు. రాయచోటి ప్రాంతం ముందు నుంచి కరవుకు మారు పేరు ఇక్కడ పచ్చదనం అంతంత మాత్రం కావడం, బోడికొండలు రాళ్లగుట్టలతో ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతున్నాయి ఇప్పటికే ఇక్కడ 45 డిగ్రీల వరకు ఎండలు మండుతున్నాయి అలాగే పీలేరులోనూ ఈసారి పెరిగిన ఎండలకు జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు గతంతో పోలిస్తే రెండు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగిందని ప్రజలు చెబుతున్నారు. రాజంపేట ప్రాంతంలో గతంతో పోలిస్తే ఈసారి ఎండలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి జిల్లాలో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో రాజంపేట కి రెండో స్థానం మదనపల్లి అనంతరం అంతా ఇంత తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతం రైల్వే కోడూరు. ఇక్కడ కూడా ఈసారి రెండు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి ప్రస్తుతం 39 నుంచి 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అనూహ్యంగా పెరిగిన విద్యుత్ వినియోగం రాయచోటి లక్కిరెడ్డిపల్లె రామాపురం గాలివీడు చిన్నమండెం మండలాల్లోని సబ్ స్టేషన్ లో నుంచి విద్యుత్ వినియోగం భారీగా పెరిగినట్లు రికార్డులు చూపిస్తున్నాయి వ్యవసాయ బోరుబావులకు విద్యుత్తును ఎక్కువగా వినియోగిస్తున్నారు రాయచోటి రాజంపేట లోను రెండు లక్షలు యూనిట్లు పైగానే విద్యుత్ వినియోగం పెరిగినట్లు అధికారులు సమాచారం కొన్నిచోట్ల విద్యుత్ కోతలతో జనం ముప్పు తిప్పలు పడుతున్నారు.

## మండల రెవిన్యూ కార్యాలయంను సందర్శించిన జెసి

**రాజుపాళెం, మే20,ప్రభాతవార్త.**

మండల రెవిన్యూ కార్యాలయంను శనివారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమర్ సందర్శించి కార్యాలయం ఆదు నీకరణను పరిశీలించారు, తాసిల్దార్ ఇందిరరా ణి,డిప్యూటి తాసిల్దార్ సాయనాధరెడ్డిలతో మాట్లాడుతూ భూరీ సర్వే విరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ఎంటనే పరిష్కరించాలని,అధికారులు విధుల నిర్వహణ అలసత్వం వహించరాదని తెలిపారు.



# బస్సు - ఆటో ఢీ

**- ఇద్దరికి తీవ్ర గాయాలు - ఒకరికి స్వల్ప గాయాలు**





**రాయచోటి, మే 20ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా రాయచోటి, రాజంపేట ప్రధాన రోడ్డు ఒదివేడు గ్రామం, నంద్యాల వంక దగ్గర బ్రిడ్జ్ మీద రాజంపేట బస్సు ఆటో ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. రాయచోటి నుండి రాజంపేట వెళ్తున్న బస్సు ఒదివేడు రోడ్డు నుండి రాయచోటి వైపు వస్తున్న ఆటో అధిక లోడుతో మామిడికాయలు తీసుకువస్తున్న ఆటో అదుపు తప్పబోయి టైరు పగిలి రాజంపేట బస్సు వైపు దూసుకు వెళ్లడంతో డ్రైవర్ చాకచక్కంగా బస్సును అదుపు చేశారు. బ్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు అందరూ సురక్షితంగా క్షేమంగా బయటపడ్డారు. ఏ మాత్రం బస్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఘోర ప్రమాదం జరిగేదని బస్సు బ్రిడ్జ పక్కన శిబ్యాల వంకలో పడిపోయి ఉండేదని ప్రయాణికులు వాపోయారు. ఆటోలో వస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా ఒకరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని 108 ద్వారా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఏపీఎండీసీలో పెనుమార్పులపై ప్రక్షాళన

**- ఉద్యోగ విధి విధానాల్లో, పలు శాఖల్లో జంబ్లింగ్ సిస్టంకు శ్రీకారం - స్థాన చలనాలకు శ్రీకారం**

**ఓబులవారిపల్లె, మే 20, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏపీఎండీసీ కార్యాలయంలో విధుల పట్ల పెనుమార్పులపై సవరణకు ప్రక్షాళన చేపట్టారు. ఉద్యోగుల విధి విధానాలపై స్థాన చలనానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో ఏపీఎండీసీ సంస్థకు ముగ్గురాయి అక్రమ రవాణా ముసుగులో సంస్థకు కోట్లాది రూపాయలు గండి పడడంతో నూతనంగా విధులు చేపట్టిన సీపీఓ సుదర్శన్‌రెడ్డి విధి విధానాల పట్ల పునరాలోచించి శాఖాపరంగా విధుల్లో ఉన్న ఉద్యోగుల పట్ల స్థాన చలనం విధానం ఏర్పాటు చేసి సంస్థకు ఎటువంటి నష్టం రాకుండా ఇలాంటి అక్రమ రవాణా పక్కదారి పట్టేందుకు ఎటువంటి అవకాశం లేకుండా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారనే చెప్పవచ్చు. ఏది ఏమైనా బ్లాస్టింగ్, మైనింగ్, జియాలజీ, అకౌంట్, వేబ్రిడ్జి, తూకాలు పలు శాఖల్లో మార్పులు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై అక్రమార్జనకు అడ్డుకట్ట వేసేందుకు ఆచార్య చాణక్య నీతిని ప్రదర్శిస్తూ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ అక్రమాలు జరగకుండా లోతుగా ఆలోచించి పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. విధి నిర్వహణలో నిక్కచ్చిగా, నిబద్ధతతో అవినీతి అక్రమాలకు తావులేకుండా ముక్కుసూటిగా విధులు నిర్వహించే గల అధికారని పలువురు చర్చించుకుంటున్నారు. అందులో ఎక్కడైతే శరీరంలో గాయం ఉందో అక్కడే మందు పూసి గాయాన్ని మాన్పాలనే చందంగా ఏ శాఖలో అయితే తప్పు జరిగి అక్రమ రవాణాకు దారితీసిందే అక్కడే మార్పు తెచ్చి తప్పులకు అడ్డుకట్ట వేసేందుకు పెనుమార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పవచ్చు. ఉద్యోగుల గుండెల్లో గుబులు మొదలైందని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఒక ప్రధానమైన యూనియన్ తప్పులు చేసి శిక్షలు అనుభవిస్తున్న వారికి ఊరట కల్పించేందుకు నిజాయితీ పని చేసే వారికి ఖజానాకు గండిపడకుండా చర్యలు తీసుకుంటున్న అధికారిపై కొందరు యూనియన్ నాయకులు మంచి అధికారిపై బురద జల్లుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అదే విధంగా విధులు ఎంతో బాధ్యతగా వచ్చిన 10 రోజుల్లోనే సంస్థ కార్యాచరణలో తనదైన శైలిలో ఉద్యోగుల్లో విధుల్లో పెను మార్పులు తేవడంతో పాటు పాప ప్రక్షాళన చేస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా సంస్థలోని కొంత మంది ధనాశతో అక్రమ రవాణాకు తెరలేపిన వారికి మింగుడు పడలేదు. అక్రమాలకు తావు లేకుండా చేస్తున్న అధికారిని కొనియాడాలని ప్రతిపక్ష, కార్మిక, సీపీఐ, సీపీఎం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




## తిరుపతి-గుంటూరు రైల్లో దొంగల బీభత్సం..

**కమలాపురం, మే 20, ప్రభాతవార్త:**

తిరుపతి నుంచి గుంటూరుకు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైల్లో శుక్రవారం అర్ధరాత్రి దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు. తిరుపతిలో 7.30 గంటలకు బయలుదేరాల్సిన రైలు గంట ఆలస్యంగా బయలుదేరింది. కమలాపురం, ఎర్రగుంట్ల మార్గ మధ్యలో సి.గోపులాపురం వద్ద రైల్వే ట్రాక్ మరమ్మతులు జరుగుతున్నాయి. కమలాపురం రైల్వేస్టేషన్ దాటిన అనంతరం అర్ధరాత్రి రైలు ఎర్రగుడిపాడు వద్ద ఆగింది. ఇంతలో 20 నుంచి 25 మంది వరకు దుండగులు ఒక్క సారిగా వచ్చి ఎస్-1 నుంచి ఎస్-6 వరకు కిటికీ పక్కన ఉన్న మహిళల మెడలలో నుంచి బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయారు. అయితే ఉలిక్కి పడిన ప్రయాణికులు దొంగలను ప్రతిఘటించారు. దీంతో వారు దాడి చేశారు. బాధితులు ఎర్రగుంట్లలో ఫిర్యాదు చేశారు. అదే విధంగా శనివారం తెల్లవారుజామునుంచి రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. తిరుపతి-గుంటూరు రైల్లో జరిగిన దోపిడీ సంఘటనకు సంబంధించి దొంగల ఆచూకీ గుర్తించడానికి కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పర్యవేక్షణలో పోలీసుల జాగిలాలతో రంగంలోకి దిగారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కడప రైల్వే డీఎస్పీ షేక్ చాను సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. కమలాపురం సీఐ సత్యబాబు, ఎస్సై చిన్న పెద్దయ్య పాల్గొన్నారు.



సంఘటన వివరాలను పరిశీస్తున్న పోలీసులు

**దొంగలను పట్టుకుంటాం : రైల్వే డీఎస్పీ షేక్ చాను**

తిరుపతి-గుంటూరు రైల్లో శుక్రవారం జరిగిన దోపిడీ సంఘటనై కడప రైల్వే డీఎస్పీ షేక్ చాను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి-గుంటూరు రైల్లో మహిళల మెడలో నుంచి బంగారు నగలు లాక్కెళ్లడం జరిగిందన్నారు. అయితే ఎంత మంది ఈ సంఘటనలో ఉన్నారో తెలియలేదని అయితే ఆరు నుంచి 10 మంది ఉండవచ్చన్నారు. మూడు బోగీలలో ప్రయాణికులపై మహిళా ప్రయాణికులపై నగలను లాక్కెళ్లడం జరిగిందన్నారు. రైల్లో జరిగిన దొంగతనంలో ముగ్గురు మహిళల నుంచి 94 గ్రాములు బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు తెలిపారు. విచారణలో తగిన చర్యలు ముమ్మరం చేశామన్నారు. వీలైనంత త్వరలో దొంగలను గుర్తిస్తామన్నారు.

## పులపత్తూరులో వరద బాధితులకు మౌలిక సదుపాయాల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలు

**పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవు - కలెక్టర్ గిరీషా పిఎస్**

**రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త**

అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధిత గ్రామమైన పులపత్తూరులో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో నిర్లక్ష్యం తగదని, నేటి నుంచి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయకపోతే చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ హెచ్చరించారు. శనివారం కలెక్టర్ పులపత్తూరు, దళితవాడ, అరుంధతివాడల్లో పర్యటించారు. పక్కా ఇళ్ల నిర్మాణం, మంచినీటి సమస్య, రోడ్లు, లబ్దిదారుల సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. పక్కా ఇళ్ల నిర్మాణంలో నాణ్యత కొరవడిందని లబ్దిదారులు ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ చెప్పిన మేరకంటే అధనంగా స్లాబు ఏరియా పెంచి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. 3 రోజుల్లో ఆర్ఒ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటింటికి కుళాయి కనెక్షన్‌లు, వీధిలైట్లు, వచ్చే శనివారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మే 20 లోగా ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి కావాలని స్పష్టంగా చెప్పారు. వచ్చేవారం పులపత్తూరులో మరలా పర్యటిస్తానని గుర్తు చేశారు. ఇంతలోపు పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్నవారి ఇళ్లను సత్వరం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎస్‌సి కాలనిలో 3 రోజుల్లో విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఇళ్లల్లో ఆడుకొనేందుకు రెండెకరాల ఆట స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దేవాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సూచించారు. ఇళ్లపట్టాలు ఇంకా ఇవ్వనివారికి వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ పనులను సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, గృహనిర్మాణశాఖ పిడి శివయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్, ట్రాన్స్‌కో డిఇఇ చంద్రశేఖర్‌రెడ్డి, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, ఎంపిటిసి బాలమునిస్వామి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.



పులపత్తూరులో వరదబాధిత లబ్దిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా పిఎస్

## ప్రముఖ న్యాయవాది జీఎస్ మూర్తికి సన్మానం

కడప లీగల్, మే 20, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీలో గత 40 సంవత్సరాల పాటు వివిధ పార్టీ పదవుల్లో పని చేసి పార్టీ ఆదేశానుసారం అంకిత భావంతో పలు కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న ప్రముఖ క్రిమినల్ సీనియర్ న్యాయవాది జి.ఎస్.మూర్తి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇతర జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. కడప పట్టణంలో రహ్మతీయ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన తెదేపా మినీ మహానాడు ఉత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో సీనియర్లుగా ఉంటూ అంకిత భావంతో పని చేసిన ఐదుగురు సీనియర్ నాయకు లను అధిష్టానం ఆదేశాల మేరకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా లీగల్ విభా గంలో గత 40 సంవత్సరాలుగా పని చేస్తూ పార్టీ అభ్యున్నతికి, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఉచిత న్యాయసేవలు అందిస్తూ కార్యకర్తలకు న్యాయపరంగా సలహాలు, సూచనలు ఇస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పార్టీ కోసం పని చేస్తున్న వ్యక్తి న్యాయవాది జీఎస్ మూర్తి అని అన్నారు. అలాగే ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న తెదేపా కార్యకర్తలకు ఎలాంటి పోలీసు కేసుల్లో ఇరుక్కున్నా వారికి నేనున్నానని న్యాయవాది జీఎస్ మూర్తి భరోసా ఇచ్చి కేసులు పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. 10 సంవత్సరాల పాటు జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేసి మచ్చలేని న్యాయవాదిగా ఇటు కక్షిదారుల్లోనూ, అటు ప్రజల్లోనూ న్యాయాధికారుల్లోనూ మన్ననలు పొం దిన వ్యక్తి అని మూర్తిని కీర్తించారు. తెదేపా అధికారంలో ఉన్నా, లేకున్నా ఎలాం టి లబ్ధి ఆశించకుండా పని చేసిన వ్యక్తి అన్నారు. రాష్ట్రంలో తెదేపా అధికారం లోకి రావడం తథ్యమని జీఎస్ మూర్తి లాంటి సీనియర్ నాయకులకు ప్రభు త్వంలో మంచి గుర్తింపు పార్టీ ఇస్తుందని వారు స్పష్టం చేశారు. కార్య క్రమంలో కడప తెదేపా ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సీనియర్ నాయకులు హరి ప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, ఎక్స్‌పీటీ శివశంకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో మైదుకూరు విద్యార్థికి 173వ ర్యాంక్

మైదుకూరు మే 20, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో గల శాంతినికేతన్ పాఠశాలకు చెందిన మైదుకూరు విద్యార్థి కొసెట్టి నరసింహా రాయల్ ఏపీ పాలిసెట్ పరీక్షల్లో 173వ ర్యాంకు సాధించాడు.120 మార్కు లకు గాను 114మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 173వ ర్యాంక్ సాధించిన విద్యార్థిగా నిలిచాడు. ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల యాజ మాన్యం విద్యార్థిని అభినందించారు.

## టిట్కో ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయండి

రాష్ట్ర ఛైర్మెన్ ప్రసన్నకుమార్

మదనపల్లె. మే 20 ప్రభాతవార్త :




టిట్కో ఇండ్లను జూలై నెలాఖరులోపు పూర్తి చేయాలని రాష్ట్ర టిడ్కో ఛైర్‌పర్సన్ జె.ప్రసన్న కుమార్ తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని ఎర్రగాని మిట్ట, వెంకప్పకోట వద్ద నిర్మాణదశలో ఉన్న టిట్కో ఇండ్లను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె అర్బన్ పరిధిలోవారికి 1872 ఇండ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు 1392ఇండ్లు పూర్తి అయ్యాయన్నారు. ఇంకా 480ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయ న్నారు. టిట్కో ఇండ్ల కాలనీకి రోడ్లు సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేలా అధికారులను ఆదేశించామన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు టిట్కో ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం వైకాపా ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలను మంజూ రు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, ఈఈ వెంకటముని, డిఈ బలరామ్, లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచి నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

మదనపల్లె. మే 20 ప్రభాతవార్త :



గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ చార్జీలను పెంచి సామాన్య ప్రజల ను నడ్డివిరుస్తొందని తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలి పారు. శనివారం టిడిపి కా ర్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోతలు లేని కరెంటు అంటూ ఓ దినపత్రికల్లో అవాస్థవ శీర్షిక ప్రచురించి ప్రజలను మభ్యపెట్టుందేకు ఇలాంటి అవాస్థవాలను ప్రచురిస్తొం దని ఆయన అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్రమం చేపట్టి రైతులను కూడా పూర్తిగా ఇబ్బందులకు గురి చేస్తొందన్నారు. ప్రజావ్యతి రేక విధానాలకు పాల్పడు తున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయ న్నారు. కరెంటు కోతలతో ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ సరఫరాలో కోతలే లేవంటు మంత్రు లు ప్రకటనలు ఇవ్వడం హస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు ఎస్.ఎం. రఫి, రాటకొండ మధు బాబు, సోము, నరసింహులు, సుధాకర్, యశ్వీరాజ్, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

## కర్నాటక సిఎం ప్రమాణ స్వీకారానికి తరలివెళ్ళిన నాయకులు

మదనపల్లె, మే 20 ప్రభాతవార్త:



కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రమాణ స్వీకా రానికి శనివారం పట్టణ కాం గ్రెస్ అధ్యక్షులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. కర్నాటక రాజ ధాని బెంగుళూరులోని ఖంఠీ రవ స్టేడియంలో జరిగిన ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారానికి వీరు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిపొంది రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.మహబూబ్‌పీర్, చిరంజీవి, పాల్గొన్నారు.

## ముగ్గురి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, మే 20 ప్రభాతవార్త:

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించారు. బి.కొత్తకోట మండలం గోళ్ళపల్లెకు చెందిన శంకర్ భార్య నేత్ర(35) కూలిపనులు చేస్తుండేది. ఈ నేపత్యంలో కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది శనివారం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించారు. మదనపల్లె పట్టణంలోని దేవళంవీదికి చెందిన బాలక్రిష్ణ భార్య కవిత(23)ను కొద్దిరోజులుగా సత్యసాయి జిల్లా కదిరికి చెందిన వినోద్‌కుమార్ నాయక్ వేధిస్తున్నాడు. అతని వేధింపులు భరించలేక జీవితం మీద విరక్తి చెందిన నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. అలాగే వాల్మీకిపురం మండలం పునుగుపల్లెకు చెందిన హరిక్రిష్ణ భార్య చందన(25) భర్త మద్యం సేవించి ఇంటికొస్తుండడంతో మనస్థాపం చెంది యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు బాధితులను జిల్లా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పట్టణ బాట

జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె. మే 20 ప్రభాతవార్త :



ప్రజా సమస్యలు తెలుసు కునేందుకే పట్ట ణంలో పట్టణ బాట నిర్వ హించి నట్లు జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణంలోని సిటిఎం రోడ్డు, టిఎన్.నాగిరెడ్డివీధుల్లో జనంకోసం జనసేన పట్టణబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అవు తున్నా ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వార్డు బాటలో ఆయనకు జనసేన యువనాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, అడప సురేం ద్ర, జనార్ధన్, బాబు, శంకర్, జగదీష్, చిరంజీవి పాల్గొన్నారు.

## టిబి వ్యాధిగ్రస్తులను ఆదుకోందాం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లెక్రైం, మే 20 ప్రభాతవార్త:



టిబి వ్యాధిగ్రస్తులు మందులతో పాటు సమ తుల్యత ఆహారాన్ని తీసు కుంటే టిబి వ్యాధి తొందరగా నయం అవుతుందని ఎమ్మె ల్యే నవాజ్‌బాషా వ్యాధిగ్రస్తు లకు సూచించారు. టిబి వ్యాధిగ్రస్తులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించే దుకు నిక్షయ్‌మిత్రతో దత్తత తీసుకోవడానికి పలు స్వచ్చందసంస్థల నిర్వాహకులు బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. క్షయవ్యాధిగ్రస్తులకు ప్రధాన మంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ నిక్షయ్ మిత్ర పథకంతో పౌష్టికాహారం సాయం అందించడంకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విధాలుగా కృషి చేస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే, వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డ్ కౌన్సిలర్లు, అందరూ కలసి 100మంది ఇతర దాతలు 50మందిని ఆరునెలలు పాటు దత్తత తీసుకోవడంతో పాటు వారికి సరుకులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మెడికల్ సూపరిండెంట్ పద్మాంజలి, సీనియర్ వైద్యులు పాల్‌రవికుమార్, డాక్టర్ రామ్మూర్తినాయక్, డాక్టర్ ఆంజినేయులు,టిబి మెడికల్ ఆఫీసర్ శ్రీదర్, డయాలసీస్ ప్రభాకర్, సుశీల, వనజకుమారి, జ్ఞానతిలగం పాల్గొన్నారు.

## పాముకాటుతో ఇద్దరికి తీవ్ర అస్వస్థత

మదనపల్లెక్రైం, మే 20 ప్రభాతవార్త :

పాముకాటుతో ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మదనపల్లె పట్టణంలో రామారావుకాలనీకి చెందిన రఘుపతి భార్య మైథిలీ(26) శనివారం ఇంటిలో నిద్రి స్తుండగా ఓ పాము కాటేసింది. పిటిఎం మండలం అంకిరెడ్డిపల్లెకు చెందిన నగేష్(30) పొలం వద్ద పనులు చేస్తుండగా విషసర్పం కాటేసింది. వీరిద్దరూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన స్థానికులు బాధితులను 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స అందించారు.

## రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన జెడి


పెద్దతిప్ప సముద్రం మే 20, ప్రభాతవార్త



పిటిఎం మండ లంలోని సంపతికోట. తు మ్మరకుంట. రాపూరి వారి పల్లి .బూర్లపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అగ్రికల్చర్ అధికారిని ఉమా మహేశ్వరి శనివారం రోజున పర్యటించి పరిశీలించారు. రైతు భరోసా కేంద్రాల తనిఖీల అనంతరం ఈ సందర్భంగా ఆర్బికే లోని రికార్డులు. విత్తన కాయలు రైతు లకు కావలసిన ఎరువులు అందుబాటు లో ఉన్నాయని ప్రతి ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా సకాలంలోనే అందించాలన్నారు. రైతులకు కావలసిన ఖరీఫ్ సాగుకు సరిపడే విత్తనాలను అందజేశామని ఆమె అన్నారు. అయితే రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించా లని ఎలాంటి అక్ర మాలకు పాల్పడకుండా రైతులకు ఆర్‌బికే ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలను సక్రమంగా అందించాలని ఆమె అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని అగ్రికల్చరల్ జేడీ ఉమా మహేశ్వరి తెలిపారు. పాస్ బుక్కు ఉన్న ప్రతి రైతుకు ఎరువులు విత్తన కాయలు సకా లంలో అందించాలన్నారు. బూర్లపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అగ్రి కల్చరల్ అధికారిని ప్రేమలత. గ్రామ పంచాయతీల సర్పంచులు. సచివాలయాల సిబ్బంది. రైతు భరోసా కేంద్రాలకు సిబ్బంది పాల్గొన్నారు

## చిట్వేలి మానవత ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ


చిట్వేలి, మే 20 ప్రభాతవార్త



చిట్వేలి మండలం ఎం.గొల్లపల్లె హరిజనవాడ గ్రామవాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పందికాళ్ల మణి పెద్దకుమారుడు పంది కాళ్ల వెంకటరమణ (ఇండి యన్ ఆర్మీ ఢిల్లీ), కుమా రుడు పందికాళ్ల స్టాలిన్ 3వ జన్మదినం సందర్భంగా శనివారం మధ్యాహ్నం చిట్వేలి మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో అనాథలకు, యాచకులకు మిఠా యిలు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటి సభ్యులు పందికాళ్ల మణి, కుటుంబ సభ్యులు, మానవతా ఛైర్మన్ చౌడవరం సురేంద్రరెడ్డి, అధ్యక్షులు కుంభగిరి మునిరావు, చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటి సభ్యులు గాడి ఇంతి యాజ్, కె.నరసింహనాయుడు, వికలాంగుల సంఘం అధ్యక్షులు జె.ఎన్. ఆంధ్రయ్య, ఒలిమినాగయ్య, సాయిరాం, జోరోపల్లె నారాయణ పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ బర్తడే సందర్భంగా రక్తదానం, అన్నదానం

రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త



నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఆయన అభిమానులు ఉదారంగా తమ అభిమా నాన్ని సేవా కార్యక్రమాలతో చాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం సమద్ థియేటర్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. జూనియర్ ఎన్‌టిఆర్ పురస్కరించుకొని 40 కిలోల భారీకేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకొన్నారు. డ్యాన్సులతో కేరింతలు కొట్టారు. అంతకుముందు వారు జాతీయ రహదారిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గంధ్ర శ్రీహరినాయుడు, వక్కంటి సుకుమార్‌చౌదరి, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, ఎన్‌టిఆర్ కేశవ, వాసుదేవరాజు, తేజ్‌రెడ్డి, మధుసూదన్‌నాయుడు, లక్ష్మీకర్, గంగాధర్, కిశోర్, సుబ్రమణ్యంరెడ్డి, శ్రీను, రెడ్డయ్య, ముఖ్య అతిథులుగా బాపనయ్యానాయుడు, డిఆర్ఎల్ మణి, నాయిని దివాకర్‌నాయుడు, మేడికొండ వెంకటేశ్‌నాయుడు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా సెక్రటరీ

దువ్వూరు, మే 20, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాన్ని జిల్లా సెక్రటరీ అమీరుద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంఒ విద్యార్థులు ఎండలో తిరగకుండా ఉండేందుకు గ్రంథాలయాల్లో శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. దువ్వూరు గ్రంథాలయానికి రోజు విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నా రన్నారు. వేసవి శిబిరాలు సద్వినియోగం చేసు కున్నారని 7వ తేదీ వరకు జరిగే శిబిరాలు ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. శనివారం 34 మంది విద్యార్థులు రాగా ప్రధానోపాధ్యాయులు మస్తాన్ స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు. శేషాచార్యులు కథలు రాయడం చేయించినట్లు గ్రంథాలయాధికారి శ్రీని వాస రావు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

## గుడిపాడు విద్యార్థి ప్రతిభ

దువ్వూరు, మే 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుడిపాడు శంకరాచార్య హై స్కూలుకు చెందిన వరికూటి శ్రీశాంత్‌రెడ్డి పాలి టెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో 37వ ర్యాంక్, జిల్లాలో 1వ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల కరస్పాం డెంట్ మూలె రామ్మోహన్ తెలిపారు. శనివారం విడుదలైన పాలిటెక్నిక్ ఫలితాలలో శ్రీశాంత్‌రెడ్డి 120మార్కులకు గాను 119 మార్కులు సాధించారన్నారు. ఈ విద్యార్థి గతంలో కూడా జేవీవీ టాలెంట్ టెస్టులో మండలంలో ప్రథమ స్థానాన్ని సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం కేంద్ర ప్రభుత్వం వీవీఎం పరీక్షల్లో రాష్ట్రంలో 3వ ర్యాం కు, జిల్లాలో మొదటి ర్యాంక్, ఇటీవల పదో తరగతి మార్కుల్లో 580 మార్కు లు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరచడంతో గ్రామ పెద్దలు, విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు పోలీసుశాఖ కృషి

– కడప వన్‌టౌన్ సీఐ ఎన్‌వీ నాగరాజు

కడప క్రైం, మే 20, ప్రభాతవార్త:



ప్రజల దాహార్తిని తీర్చేం దుకు పోలీసుశాఖ కృషి చేస్తోందని కడప వన్‌టౌన్ సీఐ ఎన్‌వీ నాగరాజు తెలి పారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో చలివేంద్రాలను ప్రారంభించారు. శనివారం కడప వన్ టౌన్ పోలీసుస్టేషన్ ముందు సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి, సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు మంచినీళ్లను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈసౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసు కోవాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షునిగా రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త



నంద్యాల పార్లమెంట్ జిల్లా బిజెపి ఇన్‌ఛార్జిగా రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడును నియ మిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అధికారికంగా ప్రకటించారు. గన్నవరంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాలకు జిల్లా యూనిట్ గా ఇన్‌ఛార్జిలను ప్రకటించారు. ఎబివిపి లో విద్యార్థిదశ నుంచి అంచలంచెలుగా ఎది గిన రమేష్‌నాయుడు గత ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లి బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం పార్టీ అసెంబ్లి ఇన్‌ఛార్జిగా కూడా పని చేస్తున్నారు. ఈనేపథ్యంలో తనపై నమ్మకం ఉంచి నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్రపార్టీ నాయకత్వానికి రమేష్‌నాయుడు కృత జ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నంద్యాలలో పార్టీ పటిష్టత కోసం పనిచేస్తామన్నారు.

## 23 లోగా పెన్షనర్‌లు ఈకెవైసి పూర్తి చేయాలి


సహాయ ఖజానా అధికార అమీనుద్దీన్

రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త

ఈనెల 23లోగా పెన్షనర్‌లు ప్రతిఒక్కరు తమ ఖాతాల్లో ప్రభుత్వం నుంచి అందే సొమ్ము కచ్చితంగా జమ కావాలంటే ఈకెవైసి పూర్తి చేసుకోవాలని రాజంపేట ఉప ఖజానా అధికారి అమీనుద్దీన్ కోరారు. పెన్షనర్ల అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పెన్షనర్ ఈకెవైసి వెంటనే చేయించుకోవాలని కోరారు. ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ నెంబరును ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈకెవైసి తప్పనిసరి అని స్పష్టం చేశారు. లేదంటే పెన్షన్ నిలబడే అవకాశం కూడా లేకపోలేదని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పి.పిచ్చయ్య పేర్కొన్నారు.

## కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ ప్రభంజనంతో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నా రు. శనివారం నగరంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తు దేశాన్ని నాశనం చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రభంజనమే నేడు కర్ణా టక గెలుపు అని తెలిపారు. 2024లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. తెలంగాణలో కూడా కర్ణాటక ప్రభంజనమే పునరావృతం కాబోందని జోష్యం చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ జజెండా ఎగురవేయడం జరుగు తుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు పెనుబాల ఓబులేసు, గంగాధర్ పాల్గొన్నారు.

## 25వ తేదీన చలో అమరావతి

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:



ఈనెల 25వ తేదీన చలో అమరావతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షులు దుదుం రెడ్డిబాబు ఆదేశాల చేపట్టినట్లు బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఒర్సు వవీరభాస్కర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతిలో అసెంబ్లీ ముట్టడి ఈనెల 25వ తేదీన ప్రతి ఒక్కరూ వచ్చి మన ఉద్యోగాలు మనకు ఇవ్వాల్సిందే అనే నినాదంతో చలో అమరావతి కార్యక్రమంలో పాల్గొని తమ డిమాండ్ల కోసం ముట్టడిని జయప్రదం చేయాలని తెలిపారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ

రాజంపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త



విద్యార్థులు నిర్దేశించిన కాలం లో క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని తిరు మల తిరుపతి దేవస్థానం అన్నమా చార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల 25వ వార్షికోత్సవ వేడుక లను ఆయన ఎఐటిఎస్ అధినేత చొప్పా గంగిరెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలతో పాటు చదువుకున్న విద్యా సంస్థకే కాకుండా దేశానికి కూడ కీర్తి ప్రతిష్టలు తెచ్చేలా కష్టపడి చదవాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత భావాలను అలవరుచుకోవా లన్నారు. కొద్దికాలం కష్టపడితే జీవితకాలం సుఖంగా జవించవచ్చునన్నారు. అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తమ కళాశాలలో నాణ్యమైన సాంకేతిక విద్యను అందించ డంతో పాటు అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార క్రమంలో రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ

## శ్రీసుబ్రమణ్యస్వామివారికి వెండి కిరీటం బహుకరణ

వాల్మీకిపురం, మే 20ప్రభాతవార్తః



పట్టణ పొలిమేర్లలో వెలసిన శ్రీదేవ సేన వల్లి సమేత సుబ్రమణ్యస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణానికి చెందిన దాత వసుంధరమ్మ సుబ్రహ్మణ్యస్వామి వారికి చేయించిన వెండి కిరీటంను బహుకరిం చారు. ఈకిరీటాన్ని ఆలయ ప్రధాన అర్చ కులు సాలి గ్రామ శ్రీనివాసాచార్యులకు అందించారు. ఈసందర్భంగా వేద పండి తులు మంత్రోచ్ఛారణల మద్య కిరీటా నికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివద్ది కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తేనెటీగలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది

వాల్మీకిపురం, మే 20 ప్రభాతవార్తః



మానవాళికి తేనెటీగలు ఎంతగానో ఉపయోగ పడుతాయని మానవాళి మను కూడా తేనెటీగలపైనే ఆధారపడి ఉందని స్థానిక జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభు చరణ్ అన్నారు. శనివారం ప్రపం చ తేనెటీగల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మదనపల్లె రోడ్డు లోని అగ్నిమాపక బాధ్యత కాలనీ లో తేనెటీగల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ తేనెటీగలు లేకుంటే మానవజాతి మొత్తం 30 రోజుల్లో అంతరించిపోతుందన్నారు. తేనె టీగలు, తుమ్మెదలు అదశ్య మైతే సుమారు 25వేలు రకాల పుష్పించే పండ్లు, కూరగాయల జాతుల్లో 60 శాతం నశిస్తాయని దానివలన పంటల దిగుబడి తగ్గి ఆహార కొరత ఏర్పడు తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మౌళిక వసతులను కల్పించడమే లక్ష్యం

వాల్మీకిపురం, మే 20 ప్రభాతవార్తః



పీలేరు నియోజక వర్గంలోని కుగ్రా మాలలో సైతం మౌళిక వసతులను కల్పిం చడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నట్లు స్థాని క ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జర్రావారిపల్లె పంచాయతీ కొత్తపల్లె మల్‌రెడ్డి గారిపల్లె ప్రాంతాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు ఎమ్మెల్యే వెళ్లి గ్రామ సమ స్యలతో పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ టీసీ సభ్యురాలు నిరల్మ, సర్పంచి మునిభాస్కర్, మాజీ సర్పంచి చంద్రశేఖర్, నాయకులు రాయు డు, ఆనంద్, నరసింహులు, గ్రామస్తులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అభిమానుల కోరిక మేరకు టీ తాగిన నల్లారి

పీలేరు, మే 20 ప్రభాతవార్తః



పీలేరు పట్టణంలోని మదనపల్లె రోడ్డు షాదీమహల్ ఎదురుగా పుణ్య వతి టిఫెన్ సెంటర్ దగ్గర కేజీఎన్ రెడ్డిబాషా పిలుపు మేరకు తెదేపా జాతీ య నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అందరితో కలిసి టీ తాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిమానులతో కలవడం సంతోషంవ్యక్తం పరిచారు. తమ కోరిక మేరకు ఇక్కడికి రావడంపై ఇందిరానగర్, సుధా సుధీర్ వీధి, శ్రీనివాస నగర్‌కు చెందిన తెదేపా కార్యకర్తలు అభిమానులు కిశోర్ కుమార్‌రెడ్డి రాకతో హర్షం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో ప్రసాద్‌రాజు, శివ ప్రసాద్‌రాజు, రాజన్న, శ్రీకాంత్, గురునాధ్, రాజేంద్ర పాల్గొన్నారు.

## హంతకుడిని కఠినంగా శిక్షించాలి

పీలేరు, మే 20 ప్రభాతవార్తః



పట్టణంలో పట్టపగలే మహమ్మదాలి అనే ముస్లీం యు వకుడిని కిరాతకంగా హత్య చేసిన హంతకుడిని కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ శనివారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. ఇంటిలో పెద్ద దిక్కు కోల్పోయిన మహమ్మదాలి కుటుంబాన్ని ఆదుకోవా లని కోరారు. హత్యకు గల కారణాలు పోలీసులు బయట పెట్టాలని ఇలాంటి సంఘటనలు పట్టణంలో పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

## కోటపల్లె ఆర్ఓ ప్లాంటులో ప్రజలతో మాటామంతి

పీలేరు, మే 20 ప్రభాతవార్తః



పట్టణంలోని కోటపల్లె మినరల్ వాటర్ ప్లాంటు నందు నీరు సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని ప్రజలతో స్థానిక సర్పం చి డాక్టర్ హబీబ్ బాషా మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆప్రాంతంలో ఏవైనా సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు. పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డ్రైనేజీ కాలువల పరి శుభ్రతపై పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ నల్లగుట్టలో హెచ్‌డీపీ పైపు మరమ్మ తులు చేయించారు.ఎల్‌బీఎస్ రోడ్డులో చెట్లను పరిశుభ్రం చేయించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాతమ్మ తిరుణాళ్లు



సుండుపల్లి, మే 20ప్రభాతవార్త:

సుండుపల్లి మండల కేంద్రానికి దగ్గరలోని పెద్దమా దిగపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ మాతమ్మ తిరుణాళ్ల మహో త్సవంలో భాగంగా మాతమ్మ ఆలయంలో పూజలు, అభి షేకలతో కార్యక్రమాలు శనివారం నుండి మొదలయ్యాయి. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యురాలు య ద్రపురెడ్డి జయమ్మ శనివారం అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే తిరు ణాళ్లల్లో అమ్మవారిని దర్శించుకొని భక్తి శ్రద్దలతో పూజలు జరిపి అమ్మవారి కృపకు పాత్రులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రూ.6వేలు పింఛను పెంచాలి..

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:



కడప కలెక్టరేట్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ధర్నాను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు రూ.6వేలు పింఛను పెంచాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడి జిల్లాలో వెంటనే వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని భార్యాభర్తలు ఇద్దరూ వికలాంగులు అయితే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. చదువు లేని వారైతే రూ.5లక్షలు రుణ సదుపాయం కల్పించాలన్నారు. వికలాంగుల అంత్యోదయ కార్డులకు 35 కేజీల బియ్యం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు మాతయ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డయ్య మహిళా అధ్యక్షురాలు లలిత నగర అధ్యక్షుడు ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి నాగయ్య, అంజి రంగారెడ్డి, నర్సారెడ్డి, నారాయణమ్మ, గంగాధర్, సుబ్బరాయుడు, ఓబయ్య పాల్గొన్నారు.

## మామిడి మొక్కలు నాటి తీరుతాం

### రాజంపేట నియోజకవర్గ యువనాయకులు అతికారి దినేష్

సుండుపల్లి మే 20, ప్రభాతవార్త



రైతులు మామిడి చెట్లు నాటి తీరుతాము అని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు అతి కారి దినేష్ అన్నారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మల్లక్కగారి పల్లెలో పొలాల్లో మామిడి చెట్లను నరికి వేయడం నీచమైన చర్య అని జనసేన పార్టీ యువ నాయకులు దినేష్ అన్నారు కొంతమంది రెవెన్యూ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా ఉన్నారని కొంతమంది రైతులు వారి పెద్దల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములను మరియు పొలాల్లో ఉన్న మామిడి చెట్లను నరికి వేయడం అరాచక పాలనగా ఉందని ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసిపి వారు రైతులు పండించే పొలాల్లో చెట్లను నరికి వేయడం ఎంతవరకు సబవని రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దినేష్ అన్నారు రైతులు కడుపు కొట్టడం సుండుపల్లె మండల ప్రజలు గమనిస్తూ ఉన్నారని తెలియజేశారు కచ్చితంగా రైతులకు నా సొంత ఖర్చులతో రైతుల చేత తిరిగి మామిడి చెట్టు నాటిస్తానని దినేష్ అన్నారు ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాంద్, ఓబులేసు శ్రీనివాసులు, ఒంటేరు రాజా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా నరసింహస్వామికి పూజలు

గోపవరం,మే 20 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెర వారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి జేష్ట మాసం మొదటి శనివారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు పాల్గొన్నారు.పీడ పిశాశాల భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురైన ఎంతో మంది అభాగ్యులకు శ్రీ స్వామి దర్శనంతో వారి జీవితంలోకి నూతన వెలుగు రేఖలు వ్యాప్తి చెందుతున్నాయి. అనంతరం కన్నుల పండుగగా స్వామి అలంకరణలను తిలకించారు.హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందచేసారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని అనేక మంది భక్తులు స్వామిని దర్శించుకొన్నారు. నెల్లూరుకు చెందిన గుడ్ల నాగార్జునరెడ్డి,ధర్మపత్ని అనూషా వీరి కుటుంబీకులు ఆలయం వద్ద అన్నదానానికి అవసరమైన ఆర్ధిక సహాయాన్ని అందచేసారు. దీర్ఘకాలిక వ్యాదులతో భాదపడే వారు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దర్శనంతో ఉపశమనం కలుగుతుంది. కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

మైదుకూరు మే 20, ప్రభాతవార్త



మైదుకూరు మండలం బసవాపురం గ్రామంలో నూతనంగా నిర్మించబోవు రామా లయానికి మైదుకూరు టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బసవాపురం గ్రామ ప్రజలకి రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు మిల్లు శీను అంద చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనాన్ని అడ్డుకున్న శునకం 'లైకీ'

### – ముగ్గురు దొంగలను బెంబేలెత్తించి పరారయ్యేలా చేసిన కుక్క

కడప క్రైం, మే 20, ప్రభాతవార్త:



రాత్రి వేళల్లో తన ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి ఆదమరిచి నిద్ర పోయినా, తాను మేల్కొని ఇంటికి వెనక వైపు నుంచి దొంగతనానికి వచ్చిన ముగ్గురిని తన అరుపులతో బెంబేల్తించి పరారయ్యేలా 'లైకీ' శునకం చేసింది. అందరిచేత శభాష్ అనిపించుకుంది. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో కడప నగరంలోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో రవీంద్రనగర్‌లో చోటు చేసుకుంది. యజమాని రాజు తెలిపిన వివరాల మేరకు రవీంద్రనగర్‌లోని కళాశాల వెనక భాగాన తాము మొదటి అంతస్థులో నివసిస్తున్నామన్నారు. తాము లైకీ అనే పేరు పెట్టి కుక్కను ఎంతో ముచ్చటగా పెంచుకుంటున్నామన్నారు. తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో తాము నిద్రిస్తుండగా తమ కుక్క పెద్ద పెద్దగా కేకలు వేస్తూ అరుస్తుండగా ఉలిక్కి పడి మేలుకొని గమనించామన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వెనక భాగం నుంచి పైకి వచ్చి చోరీ చేసేందుకు రాగా తమ కుక్క అరిచిందని వారు బెంబేలెత్తిపోయి పరారయ్యారన్నారు.

## నోట్ల రద్దు మోదీ చేతకాని తనం : ఎస్.ఎ.సత్తార్

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:

నోట్ల రద్దు ప్రధాని మోదీ చేత కాని తనం వల్లే అని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తమ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2016 నవంబరు 8వ తేదీ రాత్రి 8 గంటలకు చావు కబురు చల్లగా చెప్పినట్లు ప్రధాని నరేంద్ర మోదీ నోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని స్వచ్ఛత అభియాన్‌గా వర్ణించారు. ఈ అనాలోచిత నిర్ణయం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు నోట్లు మార్చుకోవడానికి బ్యాంకుల వద్ద క్యూలో నిలబడి వందలాది మంది చనిపోయారు. ఈ నేరం పూర్తిగా మోదీ ప్రభుత్వానిదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2వేలు నోట్లతో తమ నల్ల కుబేరులకు నల్ల సంపద అంతా సర్దుబాటు చేసుకున్నాక ఇప్పుడు రూ.2వేలు నోటు రద్దు చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. ఇది ముమ్మాటికి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పిచ్చి తుగ్లక్ నిర్ణయాలు మాను కొని ప్రజా హితంగా పరిపాలించాలని హితవు పలికారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలు విజయవంతం

వీరబల్లి మే 20, ప్రభాతవార్త



మండలంలోని తాటి గుంట పల్లి, సానియాపాయ గ్రామ పంచాయతీ లలో శనివారం ఆయా గ్రామ సర్పంచులు సాదు గోపీ నాథ్ రెడ్డి నేతి ఆంజ నేయులు ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఎంపిడీఓ మల్లేశ్వరి, ఈసీ సూర్యప్రకాష్, ఏపిఓ రెడ్డయ్య నాయుడు హాజరైయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభలలో మాట్లాడుతూ రైతులకు ప్రజలకు ఉపయోగ పడే పనుల జాబితాను గుర్తించి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలోని సమావేశం నిర్వహించి గుర్తించిన పనులను ఆమోదిం చి పనులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చిందాన్నారు. వారి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తాటిగుంటపల్లి, సానేపాయ గ్రామ పంచా యతీలలో గ్రామ సభను నిర్వహించడం జరిగిందన్నారు. ముక్యంగా రైతులకు, ప్రజలకు ఉపాధి పనులు పట్ల అవగాహన కల్పించారు. అనంతరం సానేపాయ సర్పంచ్ నేతి ఆంజనేయులు ఆహాజరైన అధికారులను సన్మానించారు. అనంతరం అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో టిఏ గోవిందు ఉపాధి సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పద్య పోటీలు

ప్రొద్దుటూరు మే 20, ప్రభాతవార్త



సౌరగ్రంధాలయ శాఖ ఆదేశాల మేరకు రామేశ్వరం బాల బాలికల గ్రంథాల యం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ స్కూలులో నిర్వహిం చిన సమ్మర్ క్యాంపునకు శనివారం 34 మంది విద్యార్థులు హాజరయ్యారు. రచయిత జింకా సుబ్రమణ్యం, బాలసాహితీపుత్రుడు డికె చదు వుల బాబు విశ్రాంత తెలుగు పండితులు వియంభాస్కర్‌రాజు వైమానిక దళ మాజీ ఇంజనీర్ వెంకట కొండయ్యులు ముఖ్య అతిధులుగా విచ్చేసి విద్యార్థు లకు వేమన, సుమతీ శతక పద్యాలు పాడటంలో పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డికె చదువుల బాబు మాట్లాడుతూ మానసిక పరి పక్వతకు లోకజ్ఞా నానికి పద్యాలు ఉపయోగపడతాయన్నారు. జింకా సుబ్ర మణ్యం మాట్లాడుతూ పద్యాల వలన విద్యార్థులకు పోటీతత్వం పెరుగుతుం దన్నారు. వి.యం భాస్కర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చది వి మంచి పౌరులుగా ఎదగాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. కార్య క్రమంలో సదాశివారెడ్డి, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇమాం సాహెబ్ యోగా టీచర్లు శ్రావణ, వెంకట సుబ్బమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు మే20, ప్రభాతవార్త



రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామంలో ఆవుల పబ్బము, గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు శ్రీకృష్ణాలయ యాదవ సేవా సమితి చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే ప్రొద్దుటూరు పట్టణంలో పేద ప్రజలకు ఆహారాన్ని అందిస్తూ అన్న దాతగా పేరుగాంచిన చల్లా రాజ గోపాల్ యాదవ్ శనివారం టంగుటూరు గ్రామంలో జరిగే జాతర మహో త్సవంలో పాల్గొని పేద ప్రజలతో పాటు జాతర మహోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన ప్రజలకు భోజన సదుపాయాన్ని కల్పించారు. తదనం తరం గ్రామంలో నిర్వహిస్తున్న బందలాగుడు పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. పేద ప్రజల ఆకలి బాధలను తీర్చేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆకలి అన్న వారికి నేనున్నానంటూ ఆకలిని తీర్చడం తన అదృష్టంగా భావిస్తు న్నట్లు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న భక్తులు భోజన సదుపాయం ఏర్పాటు చేసిన చల్లా రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రతాపరెడ్డి, సీతంపల్లి రమణ, మూరబోయిన శ్రీనివాస్ యాద వ్, రామయ్య యాదవ్, ఈశ్వర్ రెడ్డి, బండి శివగం గాధర్ యాదవ్, ప్రముఖ ఫిజియోథెరపి వైద్యులు డాక్టర్ సర్వేశ్, ఖాదర్బాషా, ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల గంగయ్య, మంటే లింగన్న, ఎద్దుల మల్లయ్య, నంద్యాల సుబ్బయ్య, నంద్యాల వెంకట సుబ్బయ్య, విశ్వ నాథరెడ్డి, గౌతమ్ రెడ్డి, చింతలపూడి నడిపి నరసింహులు, గంటా నరేంద్ర బాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తారురోడ్డుతో దశాబ్దాల కల నెరవేరిన వేళ..!

తంబళ్లపల్లె, మే 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కొట్టాల పంచాయతీ ఎగువ బోయపల్లెకు దశాబ్దాలుగా తీరని కోరికగా మిగిఇన తారు రోడ్డు సిద్ధం కావడంతో వారి ఆనందానికి అవధులు లేవు. తంబళ్లపల్లె – పెద్ద మండెం ప్రధాన రహదారి నుంచి ఎగవబోయ పల్లె సుమారు 3 కి.మీ దూరంలో అటవీ ప్రాంతం ఉంది. గతంలో ఆ గ్రామానికి వెళ్లాలంటే కనీసం రోడ్డు సౌకర్యం కూడా సక్రమంగా లేదు. పాలకులు ఎంత మంది మారినా ఈ మారు మూల ప్రాంతానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు సహకరించిన పాపాన పోలేదు. ఈ సమస్యను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి ఎగువబోయపల్లి తారు రోడ్డు నిర్మాణానికి అధికారులను ఆదేశించి శరవేగంగా బోయపల్లెకు రోడ్డు సౌకర్యం ఏర్పాటైంది. ఈ విషయమై కొటాల ఎగువబోయపల్లె ప్రజలతో పాటు పంచాయతీలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కృషిని కొనియాడుతూ ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని చెప్పడం విశేషం.

## ఆంధ్రకేసరి ప్రకాశం పంతులకు ఘన నివాళి

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:



కడప నగరం పాత కలెక్టర్ కార్యాలయం ఎదు రుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగాల సంఘం వారి కార్యాలయం లో టంగుటూరి ప్రకాశం పంతులు 66వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కడప జిల్లా పెన్షన్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాయల్ కరీం సేవాసమితి అధ్యక్షులు ఆర్కే అబ్దుల్ రాయల్, కరీం, జిల్లా పెన్షన్ల సంఘ సభ్యులు, పటాన్‌మహబూబ్ అలీఖాన్, నాగయ్య, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోండి

చిన్నమండెం, మే 20ప్రభాతవార్త:

ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుండి జూన్ 7వ తేదీ లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, ఎంఈసి, ఈసి గ్రూపుల కొరకు ఓసి, బిసి, విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 150 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావున 10వ తరగతి గుర్తింపు పొందిన పాఠశాలలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మార్కులు రిజర్వేషన్‌ల పద్దతిలో ప్రవేశాలు నిర్వహిస్తారన్నారు.

## జాతీయ స్థాయి బధిరుల క్రికెట్ పోటీలకు కడప బాలిక ఎంపిక

కడప వైద్యవిభాగం, మే 20, ప్రభాతవార్త:



ఈనెల 22 నుంచి 25 వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి బదిరుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు కడప నగర శివార్లలో ఉన్న దండు గ్రామానికి చెందిన మెల్లా నవ్య సరోజిని ఆంధ్ర జట్టుకు ఎంపికయ్యారు. ఆమె ఎంపిక పట్ల స్నేహితులు, బంధుమిత్రులు, హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో తన ప్రతిభను చాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి జిల్లాకు తన గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు.

## ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

### – ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్

తంబళ్లపల్లె, మే 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హు లైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్‌లో చేరడా నికి 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు ఇతర వివరాలకు ఏపీఎంఎస్.ఏపీ.గో.ఇన్ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు. దరఖాస్తు రుసుం ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.150 చెల్లించాలన్నారు. పాఠశాలలో ప్రవేశాలకు 10వ తరగతి మార్కులు మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరాలకు ప్రిన్సిపల్‌ను సంప్రదించాలన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్పీ ప్రేర్ణకుమార్

ప్రొద్దుటూరు క్రైం, మే 20, ప్రభాతవార్త:



వేసవి కాలం ఆరంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదాచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు దాహం తీర్చేందుకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయం వద్ద ఏఎస్పీ ప్రేర్ణకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో సామాన్య ప్రజలు, పాదాచారులు అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ రాజారెడ్డి, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ స్థాపన ఆపాలి

ప్రొద్దుటూరు క్రైం, మే 20, ప్రభాతవార్త:

ఖమ్మంలో శ్రీకృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పడం దుశ్చర్యగా భావిస్తున్నామని జాతీయ వాద రచయితల సంఘం ఏపీ రాష్ట్ర కార్య దర్శి డా.పెరుగు భవానీ శంకర్ అన్నారు. ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల అభిమాని, ఒక నటుడు మాత్రమే అని భగవంతుడు కాదన్నారు. బీఆర్ఎస్ విగ్ర హం ఏర్పాటుకు అనుమతించడం తగదని హితవు పలికారు. ఇప్పటికైనా విగ్రహ స్థాపనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం..

కడప ఎడ్యుకేషన్, మే 20, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో కడప, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు 4 నెలల కాలవ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్ నేర్పించడం జరఉగుతుందన్నారు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సదుపాయం ఉంటుందన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనే వారు హెచ్‌టీటీపీ//నిహార్‌స్కిల్. కామ్/అప్లై-ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలన్నారు. వివరాలకు 7013665112,9059160549నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్ ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం..

లక్కిరెడ్డిపల్లె, మే 20, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెలోని ఏపీ మోడల్ కాలేజీలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రేఖ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ప్రవేశం కోసం అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈనెల 22వ తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని పూర్తి చేసిన దరఖాస్తులు కళాశాలలో అప్పగించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ.150, ఓసీ, బీసీ, ఈడబ్ల్యూసీ విద్యార్థులు రూ.200 నిర్ణీత రుసుము చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన పది విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 10వ తరగతి మార్కులు ఆధారంగా ఇంటర్మీడియట్‌లో ప్రవేశం ఉంటుందని ఆమె తెలిపారు.

## డ్రోన్ల ఉపయోగంపై రైతులకు అవగాహన

కలికిరి, మే 20, ప్రభాతవార్త:



మండలంలోని పత్తాగడ పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో శనివారం కిసాన్ డ్రోన్ల ఉపయోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం వ్యవసాయాధికారి మమతారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అన్న మయ్య జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడీఏ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ డ్రోన్ల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. కిసాన్ డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేసుకోవచ్చన్నారు. తద్వారా సమయం ఆదా కావడమే కాకుండా రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. కిసాన్ డ్రోన్లను రైతులకు సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. అగ్రికల్చర్ డిప్లొమో చదివిన వారికి ప్రాముఖ్యత ఇచ్చి వారికి డ్రోన్లను అందజేయడం వలన నిరుద్యోగ సమస్య కూడా పరి ష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో పత్తాగడ పంచాయతీ రైతు భరోసా కేంద్రం ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ సంచాలకులు సాయిలోకేష్ పాల్గొన్నారు.

## పెండ్లిమర్రిలో చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై

పెండ్లిమర్రి, మే 20, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పెండ్లిమర్రిలో శనివారం చలివేంద్రాన్ని ఎస్సై సునీల్ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని పాదాచారులు, వాహనదారులు ఈ చలివేంద్రాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భరత్ పెట్రోలు బంక్ ప్రారంభోత్సవం

వీరబల్లి మే 20, ప్రభాతవార్త

మండలంలోని వాహనదారులకు నేతి నుండి కాస్త ఊరట కలగనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన భారత్ పెట్రోల్ సేవను నేతి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటాయాని పెట్రోల్ బంక్ అధినేతలు మండల వైసీపీ నాయకులు గాలివీటి. వీరనాగి రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త, లివిన్ దయాగ్నస్టిక్ అధినేత గాలివీటి. వేవేకానంద రెడ్డి, వీరబల్లి వైసీపీ నాయకుడు గాలివీటి. ధర్మా రెడ్డి ఒక ప్రకటనలో తెలుపరు. కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలిపారు.

## జూ॥ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా యాకులకు పాదరక్షలు పంపిణీ

ప్రొద్దుటూరుఅర్బన్ మే 20, ప్రభాతవార్త



జూనియర్ ఎన్టీ రామారావు 41వ వసంతంలోకి అడుగు పెడు తున్న సందర్భాన్ని పురష్కరించుకుని పట్టణ నందమూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో ఆలయల్లో పూజలు నిర్వహించి మండే ఎండలను సైతం లెక్క చేయకుండా యాచించడమే ప్రధానవృత్తిగా ఎంచుకుని బ్రతుకుబండి లాగిస్తున్న యాచకులకు స్థానిక వెంగళరెడ్డిపేటలో పాదరక్షలు పంపిణీ చేసారు. యీ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ కడప పార్లమెంటరీ వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్,యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, తెలుగు దేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మలిగేలి మల్లికార్జున, పట్టణ నందమూరి యువ సేవాసమితి కార్యవర్గ సభ్యులు డా.మచ్చా నాగభూషణం (అఖండ), గండికోట సయ్యద్ చాంద్‌బాష, పల్లె మెషెక్ నందమూరి అభిమా నులు పాల్గొన్నారు.

## మన చేతుల్లోనే ఆరోగ్యం

ప్రొద్దుటూరు అర్బన్ మే 20, ప్రభాతవార్త



ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రజల చేతుల్లోనే ఉందని ప్రముఖ వైద్యులు డా. రాజారామ్ మోహన్ రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక వేసవి శిబిరంలో భాగంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా? అనే అంశం పై జెవివి కార్యాలయం నందు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జెవివి జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డా. చక్రధర్ అధ్యక్షత వహించారు. కార్య క్రమంలో డా. రాజారామ్ మోహన్ రెడ్డి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు వేసవిలో మంచినీరు త్రాగాలని, వ్యాధులనుంచి ఎదుర్కోవాలంటే నీటిని కాచి త్రాగాలని, సెల్ ఫోన్‌ను తక్కువగా అవసరం మేరకే వినియోగించాలని లేని పక్షంలో వారికి మానసిక వ్యాధులతో పాటు కంటి చూపు తగ్గిపోయే ప్రమాదం ఉందని, చెవుడు వచ్చే అవకాశాలున్నాయని, జ్ఞాపక శక్తి తగ్గిపోతుందని వివరించారు. నోటి ఆరోగ్య సమస్యలు రానీయకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత, లాయర్ హరిత, కోఆర్డినేట్స్ అక్షయ, చరణ్, హాసిని పాల్గొన్నారు.

## ఎస్వాఐటిలో విజయవంతంగా ముగిసిన ఈఆర్ఎన్ ఈఎం

ప్రొద్దుటూరు అర్బన్ మే 20, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలోని సాయి రాజేశ్వరి ఇన్సు ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజ నీరింగ్ కళాశాలలో 19న ప్రారంభ మైన ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ రేసర్స్ ఇన్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ మేనేజ్ మెంట్ (సిఈఆర్ ఎస్ఈయం-2023) శనివారం వ్యాలిడిక్టరి ఫంక్షన్‌తో విజయ వంతంగా ముగిసిందని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా సివిల్, ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, సియస్ఈ, యం బిఏ విభాగాలకు సంబంధించి మహరాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంజనీర్లు, సైంటిస్టులు పాల్గొన్నారన్నారు. రివ్యు అనంతరం 160 మందికి పైగా ప్రజెం టేషన్, పార్టిసిపెంట్ సర్టిఫికెట్స్‌ను కళాశాల వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాన్ రెడ్డి పాల్గోన్నవారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమములో వైస్ ప్రిన్సిపల్ డాఏ. వేంకటేశ్వ రెడ్డి, అక డమిక్ డీన్ డా వై.సుబ్బారెడ్డి,హెచ్‌వోడీలు, ఏ.ఓ జగదీశ్వరరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో ఉరుసు మహోత్సవం

ఖాజీపేట మే 20, ప్రభాతవార్త



ఖాజీపేటలో శ్రీశ్రీ హజ రత్ కాజా సయ్యద్ నత హార్ షావలి ఉరుసు మహోత్సవం శుక్రవారం ప్రారంభమైంది నేడు ఖాజీ పేట నుండి జెండా మహో త్సవం సిద్ధారం కదిరుల్ల ఆధ్వర్యంలో బయలు దేరును. సోమవారం "జియారత్"తహలీల్ ఫతేహా కార్యక్రమము నిర్వహించబడును రెండు రోజులపాటు గొప్ప కవ్వాలి పోటి జరుగును. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కమిటీ సభ్యులు కోరారు. అనంతరం బచ్చాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో భక్తులు పూజలు

లక్కిరెడ్డిపల్లె, మే 20, ప్రభాతవార్త:



రాయచోటి-వేంపల్లె రహదారి మార్గంలోని మర్రి చెట్టు వద్ద వెలసిన శ్రీలక్ష్మీనర సిం హస్వామి ఆలయంలో అర్చకులు వెంకట నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించారు. రామాపురం రోడ్డు మార్గం లోని గద్దగుండ్ల రాచపల్లి సమీ పంలోని నామాల గుట్టపై వెలసిన శ్రీవెంక టేశ్వర స్వామి ఆలయంతో పాటు అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారికి పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు స్వామి వారి దర్శనాన్ని రెడ్డివారి పల్లి రోడ్డు మార్గంలోని విశ్వభారతి హైస్కూలు సమీపంలో పోసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు హరిస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అంద జేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో రహదారులను నిర్మించడమే లక్ష్యం- ఎమ్మెల్యే

చిన్నమండెం, మే 20ప్రభాతవార్త:

గ్రామాలలో సుందరమైన రహదారులను నిర్మించడమే లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలంలోని మల్లూరు – మోటకట్ల రోడ్డు నుండి బంగారు వాండ్లపల్లెకు రూ.5 లక్షల సిఎండిఎఫ్ నిధులుతో పూర్తిచేసిన సిమెంట్ రోడ్డు ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చిన్నమండెం మండలంలోని పలు గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథ్‌రెడ్డిలు ఆరా తీవారాఉ. స్థానిక గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, వైస్ ఎంపిఇ ఏజాస్ అలీఖాన్, కాంట్రాక్టర్ మేఘనాథ్‌రెడ్డి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, నాగరాజు యాదవ్, నాయకులు రామిరెడ్డి, చంద్రారెడ్డి, రమేష్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.


**ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED**
**(An undertaking of A.P. Govt)**
**Office of the ZONAL MANAGER: INDUSTRIAL ESTATE: KADAPA - 516 004**

**'e' Procurement Notice - 01**

Zonal Manager, APIIC Limited, Kadapa invites bids for the following work:

Tender Notice No : 01/ZM/APIIC/KDP/IALA/IDP-KDP/2023-24, Dated : 20.05.2023
Name of the Work : Construction of Storm water Drain in Industrial Development Park, kadapa under IALA 2023-2024.
ECV : 31,48,616.00
Bid download Starts date : 21.05.2023 AT 10.00 A.M.
Last date for submission of bids 29.05.2023 AT 01.00 P.M.
The details of tender notice and bid documents can be downloaded from website www.apeprocurement.gov.in.

sd/-
ZONAL MANAGER
APIIC LTD : KADAPA

## ఉచిత శిక్షణా కార్యక్రమాలకు నిరుద్యోగ యువతకు దరఖాస్తులు

**కడప, మే 20 ప్రభాతవార్త :**

ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే.. పలు రకాల ఉచిత శిక్షణా కార్యక్రమాలకు. జిల్లాలోని నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు. నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థ రీజినల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "డిడియు జికెవై" పథకం ద్వారా "సీడప్" సౌజన్యంతో కడప, ప్రకాశం, కర్నూల్, అనంతపురం, జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు నాలుగు నెలల కాలవ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.ఈ శిక్షణతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్, సాఫ్ట్ స్కిల్ నేర్పించబడునని.. శిక్షణ సమయంలో ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించబడునన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్మిషన్లు ఆన్లైన్లో అప్లై చేసుకునే వారు సెల్ : 7013665112, 9059160549 నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వాలంటీర్‌లు

**ప్రభుత్వం నుండి ఉత్తమ సేవామిత్ర, సేవారత్న అవార్డులు ప్రధానం**

**వాలంటీర్‌లను సత్కరిస్తున్న ఎంపిపి**

**నందలూరు, మే 20 ప్రభాతవార్త**



వాలంటీర్లను సన్మానిస్తున్న ఎంపిపి

నందలూరు మండలంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నందు చేసిన వాలంటీర్‌ల సేవకుగాను రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉత్తమ సేవావజ్రం, సేవారత్న, సేవామిత్ర ప్రకటించింది. ఇందులో నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతి సచివాలయం 1, 2 ఉన్నవారికి 5 సేవారత్న అవార్డులు, 158 మందికి సేవామిత్ర రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్‌లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సారధిగా పనిచేస్తున్నారని, వారికి ప్రభుత్వం నుండి గౌరవ వేతనం మాత్రమే అందివ్వడం జరుగుతుందని, వాలంటీర్‌లు వారికి చేసిన సేవకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఈ అవార్డులను ప్రకటించడం జరిగిందన్నారు. వీటిల్లో మండలం నుంచి ఒక్క వాలంటీర్‌కు కూడా సేవావజ్రం రాకపోవడం, వారు చేస్తున్న పనుల్లో లోపాలు ఉన్నాయని తెలియజేస్తున్నది. కనుక వారి పనితీరు మార్చుకొని వచ్చే యేడాది అయినా మండలంలో ఉన్న వాలంటీర్‌లు సేవావజ్రం సాధించాలని కోరారు. 175 మంది వాలంటీర్‌లు ఉండగా 158 మందికి సేవామిత్ర, 5 మందికి సేవారత్నం రావడం గొప్ప విశేషమేనని అన్నారు. వాలంటీర్‌లకు శాలువా కప్పి ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు. మీరు ఇంకాస్త మెరుగ్గా మీసేవలు ప్రజలకు అందించి అందరూ సేవావజ్రం వ్చేవిధంగా పనులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార ్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యం, డిప్యూటీ తహశిల్దారు మోహన్ కృష్ణ, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్, కలిముల్లాఖాన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా బిసి కార్యదర్శి తుమ్మల శ్రీధర్, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట ఎరువులు

**ఎంఎఒ శ్రీకర్**

**చిట్వేలి, మే 20 ప్రభాతవార్త**

వేసవిలో పొలానికి సారవంతాన్ని ఇచ్చే పచ్చిరొట్ట ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని చిట్వేలి మండల వ్యవసాయాధికారి శ్రీకర్ తెలిపారు. జీలుక, పిల్లిపెసర, జనుములు వంటి పచ్చిరొట్ట విత్తనాలు సోమవారం నుంచి 50 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉంటాయని అన్నారు. పైపాటి ఎరువులతో తాత్కాలిక లబ్ది చేకూరుతున్న తరుణంలో పచ్చిరొట్ట విత్తనాల సాగుతో పొలానికి అధికంగా పోషకాలు లభిస్తాయని, ధీర్ఘకాలం పాటు ఫలితం ఉంటుందని తెలిపారు. జనుము 10 కిలోలు రూ.420, పిల్లిపెసర 8 కిలోలు 388 రూపాయలు, జీలుగలు 10 కిలోలు 395 రూపాయలకు లభిస్తాయని, కావాల్సినవారు ముందుగా నగదు చెలి ంచి నమోదు చేసుకోవాలన్నారు. మండలవ్యాప్తంగా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్లు

**సుండుపల్లి, మే 20ప్రభాతవార్త:**



మండలంలోని సానిపాయ చిన్నగొల్ల పల్లి క్రాస్ దగ్గర మరిచెట్టు దగ్గర వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్లు ఈ నెల 26వ తేదీ శుక్రవారం నుండి జరుగు తుందని చిన్నగొల్లపల్లి సర ్పంచ్ రామ జయ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 7-10 గంటల వరకు పూజలు, అభిషేక ములు, అలంకారాలు, విశేష పూజలు, మంగళ హారతి, తీర్థప్రసాద వినియోగం, మధ్యాహ్నం గాలివీటి విజయసాగర్‌రెడ్డి, యర్రపురెడ్డి అజయ్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం సాయంత్రం, సాయంత్రం దీపాలంకరణ, బాణసంచ వెలుగులతో చెక్కభజనలు, శ్రీ సీతారామముల పందరి భజనల నడుమ శ్రీ ఆంజ నేయ స్వామి తిరుణాల అత్యంత వైభవంగా జరుగునని తెలిపారు. కావున భక్తా ధులు విరివిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదం, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సా ్వమి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పోలీసు చెక్‌పోస్ట్‌ను ఢీకొన్న ప్రైవేటు బస్సు

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**రామాపురం, మే 20ప్రభాతవార్త:**

మండలంలోని కసిరెడ్డిగారి పల్లి పంచాయతీ కొత్తరోడ్డు నారాయణపురంలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టు ప్రహరి గోడను శనివారం ఉదయం విఆర్‌సిఆర్ ప్రైవేటు బస్సు బ్రేక్ ఫెయిల్ అయ్యిఢీకొన్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న విఆర్‌సిఆర్ ప్రైవేటు బస్సు మార్గమధ్యలోకి రాగానే రామాపురం మండలం కొత్తరోడ్డు నారాయణపురం పోలీసుచెక్‌పోస్టు వద్దకు రాగానే బస్సు బ్రేక్ ఫెయిల్ అయ్యి పోలీసు చెక్ పోస్ట్ ప్రహారి గోడకు ఢీకొంది. ప్రమాదం తప్పడంతో డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. బస్సును రామాపురం పోలీసుస్టేషన్‌లో పెట్టినట్లు ఆయన

## ఉద్యోగుల ఆందోళన విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి**

**రాయచోటి టౌన్, మే 20ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఈనెల 22 నుంచి అక్టోబర్ 31 వరకు చేపట్టిన ఉద్యోగుల ఆందోళన కార్యక్రమం అనుమతి కొరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్‌రావు, డిఆర్వో సత్యనారాయణరావులను కలిసి కార్యాచరణకు సంబంధించిన నోటీసులు అందజేసినట్లు అన్నమయ్య జిల్లా ఎపిజిఈఏ అధ్యక్షుడు వై. శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కంచడంలో నిర్లక్ష్యం వహించడంతో ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈనెల 25వ తేదీన అన్నమయ్యజిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 26న రాజంపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట, 27న మదనపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట, 29న లక్కిరెడ్డిపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట, 30న వాయల్పాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట, జూన్ 1న పీలేరు, జూన్ 2న తంబళ్లపల్లె, జూన్ 8న రైల్వేకోడూరు కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గురుప్రసాద్, జిల్లా ట్రెజర్ సుధాకర్‌రాజు, వైస్ ప్రెసిడెంట్ నాయక్, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్‌రాజ్, రాయచోటి తాలుకా అధ్యక్షుడు సాయికుమార్, తాలుకా కార్యదర్శి సుజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా 500 మందికి అన్నదానం

**పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన అభిమానులు**



మాట్లాడుతున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమాని వీరేంద్ర.అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం.

**బద్వేలు అర్బన్, మే 20 ప్రభాతవార్త :**

జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా బద్వేలు పట్టణంలోని ఎన్టీఆర్ అభిమానులు ఊడెం వీరేంద్ర, షేక్ దిలీప్, మధు, వీరయ్య, సురేష్, ఆదర్శ్, రవి, రమేష్, వెంకట్, మహేష్‌తో పాటు పలువురు అభిమానుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం షాలోమ్ అనాధాశ్రమంలోని అనాధ పిల్లలకు అల్పాహారం, స్వీట్లు, పండ్లు పంపిణీతో పాటు, తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేపట్టడంతో పాటు మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ పలువురు అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వీరేంద్ర, కాత్రాజుతో పాటు పలువురు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా బద్వేలు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం తమకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని సినీ పరిశ్రమలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ముందుకు పోవాలని వారు ఆకాంక్షించారు.

## ఈ నెల 23 నుండి 28 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్స వాలకు ముందస్తు ఏర్పాట్లు**

**బద్వేలు అర్బన్, మే 20 ప్రభాతవార్త :**



బ్రహ్మోత్స వాలకు ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం.

పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి నవమ వార్షిక బ్రహ్మోత్స వాలు ఈ నెల 23 నుండి 28వ తారీఖు వరకు దేవాదాయ శాఖ, ట్రస్ట్‌బోర్డు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, దేవాదాయ శాఖ ఈవో శివయ్య తెలిపారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా 23వ తారీఖు మంగళవారం ఉదయం నవకలిక స్వప్నం అభిషేకం, సాయంత్రం విశ్వకేశన ఆరాధన, పుణ్యా:వచనం, రక్షా బంధనం, మృత్యుంగ్రహణం, అంకురార్పణ, వాస్తు హోమం, బుధవారం శేష వాహనం, గురువారం స్వామివారికి ఎదుర్కోలు, 26 వ తారీఖు శుక్రవారం స్వామివారి కళ్యాణోత్స వం, అనంతరం హనుమంత వాహనంపైన స్వామివారి ఊరేగింపు, 27వ తారీఖు శనివారం గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్స వం, 28వ తారీఖు ఆదివారం ఉదయం అశ్వ వాహన సేవ, చక్రస్నానం, మహా పూర్ణాహుతి, సాయంత్రం 6 గంటల నుండి ధ్వజారోహణ, పుష్ప యాగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున స్వామివారి బ్రహ్మోత్స వాలలో పట్టణ, పరిసర ప్రాంత భక్తాదులందరూ పాల్గొని స్వామివారి బ్రహ్మోత్స వాలను జయప్రదం చేయాలన్నారు.

**స్వామివారి బ్రహ్మోత్స వాలను జయప్రదం చేయాలి:**



ఈ నెల 23 నుండి 28వ తారీఖు వరకు జరగబోవు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్స వాలలో భక్తాదులందరూ విరివిరిగా పాల్గొని స్వామివారి బ్రహ్మోత్స వాలను జయప్రదం చేయాలి. పలువురు వేద పండితుల ఆధ్వర్యంలో శాస్రోక్తంగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్స వాలలో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేయుచున్న భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం.

**– బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్.**

## రైతుల డబ్బు స్వాహా చేసిన మేనేజర్‌పై కేసు నమోదు

**బి.కొత్తకోట, మే 20, ప్రభాతవార్త:**

రైతుల నుంచి ఓటీఎస్ పేరుతో డబ్బు వసూలు చేసి బ్యాంకుకు కట్టకుండా స్వాహ చేసిన మేనేజర్‌పై కేసు నమోదు చేసిన సంఘటన బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. బి.కొత్తకోట ఇండియన్ బ్యాంక్‌లో గతంలో పని చేసిన మేనేజర్ జయరాములు నాయక్ 2022లో స్థానిక రైతులు వ్యవసాయ రుణాలు బకాయిలు పడిన విషయంపై వారికి ఓటీఎస్ (వన్‌టైం సెటిల్మెంట్) ఆఫర్ ఇచ్చాడు. రైతులు ఓటీఎస్ ద్వారా కొంత రుణ భారం తగ్గుతుందని సుమారు 24 మంది రైతులు సుమారు రూ.40 నుంచి రూ.50లక్షల వరకు మేనేజర్‌కు డబ్బు చెల్లించారు. అయితే మేనేజర్ తెలివిగా రైతులు కట్టిన సొమ్ములో మూడు వంతుల భాగం స్వాహ చేశాడు. ఈ విషయం అనంతరం బ్యాంక్ ఉన్నతాధికారులకు తెలిసి జయరాములు నాయక్‌ను సస్పెండ్ చేసి కొంత రికవరీ చేశారు. ఈ విషయమై నేటి మేనేజర్ హరిదాస్ గుప్తా గత మేనేజర్ కట్టవలసిన రూ.8.30 లక్షలు రికవరీ చేయాలని శనివారం బి.కొత్తకోట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేసి లోతుగా విచారణ చేసి రికవరీ చేస్తామని విలేకరులకు తెలిపారు.

## బి.కొత్తకోట అభివృద్ధికి సహకరించండి

**- నగర పంచాయతీ మేనేజర్ రమాదేవి**

**బి.కొత్తకోట, మే 20, ప్రభాతవార్త:**

బి.కొత్తకోట నగర పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర పంచాయతీ మేనేజర్ రమాదేవి పిలుపునిచ్చారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ బి.కొత్తకోటలోని ప్రజానీకం వేసవి కాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని పగలు ఎండలకు దూరండా ఉండాలని సూచించారు. వేసవి కాలం ఉపశమనం కోసం ఓఆర్ఎస్‌తో పాటు తగు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బి.కొత్తకోట నగర పంచాయతీలో పారిశుద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆమె తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కోసం ఎంపీ పెద్దిరెడ్డి మథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల సహకారంతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు సూచనలు, సలహాలతో బి.కొత్తకోట నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## గరుడ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**బి.కొత్తకోట, మే 20, ప్రభాతవార్త:**

బి.కొత్తకోట మండలం గట్టు గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం స్వామి వారు గరుడ వాహనంపై గట్టు పురవీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె, మే 20 ప్రభాతవార్త**



జూనియర్ నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు రాజంపేట పార్లమెంటు డాక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ షషినాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జూని యర్ ఎన్టీఆర్ నందమూరి కుటుంబంలోనే గొప్ప నటుడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో అక్రమ ప్రవేశం శిక్షార్హమే

**బద్వేలు లీగల్, మే 20 ప్రభాతవార్త :**

ఒక వ్యక్తి యొక్క మత పరమైన భావాలను గాయపరచాలనే ఉద్దేశ్యంతో గానీ, అవమానపరచాలనే ఉద్దేశ్యంతో గానీ మత పరమైన భావాలను గాయపరుచుటకు అవకాశము కలదని తెలిసివుండియూ లేక ఒక వ్యక్తి యొక్క మతమునకు అవమానము జరుగుటకు అవకాశము కలదని తెలిసివుండియూ ఎవరైనా వ్యక్తి ఏదైనా ప్రార్ధనా స్థలము లోనికి గానీ, ఏదేని విగ్రహము గల ప్రదేశము లోనికి గానీ లేక అంత్యక్రియలు నిర్వర్తించుటకు ప్రత్యేకముగా కేటాయించిన స్మశాన వాటిక స్థలము లోనికి గానీ లేక చనిపోయిన వారి చితాభస్మము లేక అస్థికలను భద్రపరుచు స్థలము లోనికి గానీ అక్రమముగా ప్రవేశించినా లేక ఆ మృతదేహానికి అగౌరవము కలిగేలా ప్రవర్తించినా చనిపోయిన వ్యక్తికి ఖర్మకాండలు నిర్వర్తించుటకు సమావేశమైన వారికి భంగము కలిగించు చర్యలు చేసినా అట్టి వ్యక్తికి భారత శిక్షాస్మృతి 1860 లోని 45వ చట్టమును అనుసరించి సెక్షన్ 298 ప్రకారము ఒక సంవత్సరము వరకు కఠిన లేదా సాధారణ జైలు శిక్షతో గానీ, జరిమానాతో గానీ లేదా రెండింటితో గానీ శిక్షార్హులు అవుతారన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని సత్కరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి.

**బద్వేలు అర్బన్, మే 20 ప్రభాతవార్త :**

గనులు, విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోరుమామిళ్ల పట్టణంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళుతూ మార్గ మధ్యంలో బయనపల్లెలోని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పలువురు వైసీపీ యువ నాయకుల ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యా నగర్ వద్ద జడ్పీటీసీ వంకెల పోలిరెడ్డి, వైసీపీ నాయకులు పోతిరెడ్డి గంగిరెడ్డి, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, సర్పంచ్ జయరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర రెడ్డి లు పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికారు. అనంతరం నెల్లూరు రోడ్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్, నాగం సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఛైర్మెన్ రమణారెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు సాదరంగా పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికి శాలువా, సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి నియోజకవర్గ స్థాయిలో విద్యుత్ సబ్ స్టేషన్‌ల సమస్యలను గనులు, విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన వారు బద్వేలు నియోజకవర్గంలో నూతన సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు సింగసాని శివయ్య, ప్రభాకర్ రెడ్డి, బంగారు శీనయ్య, తోట నాగేశ్వరరావు, గొడుగునూరు ప్రతాప్, మడకల రఘురామిరెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, వినోద్‌తో పాటు భారీ స్థాయిలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల దాహార్ధిని తీర్చేందుకు మజ్జిగ వితరణ

**బద్వేలు అర్బన్, మే 20 ప్రభాతవార్త :**



మజ్జిగ వితరణ నిర్వహిస్తున్న దృశ్యం.

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బద్వేలు పట్టణంలోని సిద్దవటం, మైదుకూరు, నెల్లూరు, పోరుమామిళ్ళ నాలుగు రహదారులలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుటకు పలువురు ముందుకు రావడం ఎంతో హర్షించదగ్గ విషయం అని శ్రీ సత్యనారాయణ శిల్క్స్ ప్రొప్రైయిటర్ ముచ్చర్ల అనీల్ కృష్ణ, వాసవీ క్లబ్ ట్రెజరర్ తులసి సుధాకర్, ముచ్చర్ల ప్రవీణ్ కుమార్, ఉరిమి నాగేంద్ర, కనమర్లపూటి నాగేంద్ర అన్నారు. శనివారం నటుకుల శేషగిరిరావు తల్లి కీ॥శే॥ నటుకుల సుశీలమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని మనోజ్ సహ కారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అలాగే పి.పి.కుంట పరిధి లో నిరుపేద ప్రజలకు ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అలాగే పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని మనోజ్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు, మజ్జిగ, అన్నదానం చేపట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మనోజ్, గురు, రవి, నాగేంద్ర, గురు శేఖర్, మహేష్, రఫి, భాస్కర్, గంగానంద రెడ్డి, గంగయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సరెండర్ లీవుల మొత్తం పోలీసు శాఖ ఉద్యోగులకు జమ చేయడం హర్షం

**కడప క్రైం, మే 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు యంత్రాంగంలో పని చేస్తున్న అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం నుంచి రావాల్సిన 3 సరెండర్ లీవుల మొత్తాన్ని సుమారు రూ.560 కోట్ల మేరకు ఆయా ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేశారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసుల విజ్ఞప్తి మేరకు తమ వంతుగా కృషి చేశారని ఇందుకు తమ వంతుగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏపీ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మొత్తాన్ని పోలీసుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో ఒక్కొక్కరికి రూ.90వేల నుంచి రూ.లక్ష ఆపైన మొత్తం వస్తుందని ఆయన తెలిపారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**ఓబులవారిపల్లె, మే 20, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలంలోని పాపిరెడ్డిపల్లె, రాళ్లచెరువుపల్లె, పెద్దఓరంపాడు, చిన్నఓరంపాడు, తదితర పంచాయతీల్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఐసీఏఆర్ అనే సంస్థ (అఖిల భారత సమన్వయ ఫల పరిశోధన పథకం) లబ్ధి పొందిన దళిత రైతుల అరటి, బొప్పాయి, చీనీ, మామిడి తోటలను తిరుపతి వైఎస్ఆర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ఆర్.నాగరాజు, ప్రధాన శాస్త్రవేత్తలు డా.ఎస్.ముకుందలక్ష్మి, డా.శ్రీనివాసులురెడ్డి తదితరులు పండ్ల తోటలను పరిశీలించి వాటికి అవసరమైన ఎరువులను అందజేస్తామన్నారు. 4.9 అమృత పాని, సుగంధ రకాలు, ఎర్ర అరటి, పచ్చ అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాసులు, శంకర్, సునీత, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దచెప్పలి సచివాలయ పరిధిలో గడప గడపకు

**కమలాపురం, మే 20, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దచెప్పలి సచివాలయ పరిధిలో శనివారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామానుజన్‌రెడ్డి, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదా అనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎవరైనా అర్హులైన వారికి ఇంకా ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే వారిని గుర్తించి వెంటనే అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించడానికి ఇదొక గొప్ప అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ వైస్ ఛైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ సీనియర్ నాయకులు రాజోలి వీరనారాయణరెడ్డి, నగర వైస్ ఛైర్మన్‌లు సాదిక్, శ్రీనివాసరెడ్డి, మండలాధికారులు, స్థానిక నాయకులు చిన్ని (వెంకట సుబ్బారెడ్డి) కొత్తపల్లి సుబ్బారెడ్డి, సుబ్బన్న, సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ బల్బుల వినియోగంపై అవగాహన

**వేంపల్లె, మే 20, ప్రభాతవార్త ః**



బల్బుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేంపల్లెలో శనివారం వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు ప్రజలతో మమేకమై ఎల్ఈడీ బల్బులు ఉపయోగించడం వలన కలిగే లాభాల గురించి తెలిపారు. విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు డబ్బులు ఆదా అవుతాయని తక్కువ ఉష్ణం విడుదల అవుతుందని, తదితర ఉపయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.ఓబుళరెడ్డి, కంప్యూటర్ అధ్యాపకులు షఫి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లా సెట్ పరీక్ష

**వైవీయూ, మే 20, ప్రభాతవార్త:**

కడప జిల్లా వ్యాప్తంగా లా సెట్‌కు దరఖాస్తూ చేసుకున్న అభ్యర్థులు శనివారం ప్రశాంతంగా పరీక్ష రాశారు. అభ్యర్థులు రెండు గంటలకు పరీక్ష సెంటర్‌కు హాజరై ఆన్‌లైన్ పరీక్షకు హాజరయ్యారు. ఈ సారి నిరుటికంటే ఎక్కువ మంది అభ్యర్థులు లా సెట్ పరీక్షకు హాజరయ్యారు.

## ఆపస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**గాలివీడు, మే 20ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం గాలివీడు మండల నూతన కార్యవర్గాన్ని స్థానిక ఆపస్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా అన్నమయ్య జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. నరసింహులు హాజరయ్యారు. మండల అధ్యక్షుడిగా ఎం. రెడ్డెయ్య, ప్రధాన కార్యదర్శిగా నరేంద్రనాయక్, కోశాధికారిగా దేరంగుల వెంకటరమణలను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు రెడ్డెయ్య రాజు మాట్లాడుతూ మండల స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల పనిచేసి వాటి పరిష్కారానికి దోహదపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దేరంగుల రామేశ్వర్, శివరామిరెడ్డి, వెంకటయ్య, ఓబులేసు, కవిత, శ్రీనివాసులు, రాజేంద్రలు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల

**గాలివీడు, మే 20ప్రభాతవార్త:**

నేటి ఆదివారం, సోమవారం రోజులు శ్రీ రేణుక ఎల్లమ్మ తిరుణాల జరగనున్నది. సాధారంగా మొలకల పౌర్ణమి తర్వాత వచ్చే అమావాస్య రోజు చేసే పుట్టపూజతో అమ్మవారిని ఊరేగించడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత రెండు రెండు రోజులువివిధ పల్లెల్లో అమ్మవారి మూలవిరాట్‌ను ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్దలతో ఊరేగిస్తారు. ఆదివారం రాత్రికి అమ్మవారికి చాందిని బండ్లు, కోలాటాలు, భజనలు, అరెస్ట్రా బాణాసంచా మొదలైనవి ఏర్పాటు చేయనున్నారు. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక బోనాలు కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.













